ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

థాయిలాండ్ ప్రధానిగా

పేటోంగ్టార్న్ షినవత్రా

థాయిలాండ్, ఆగస్ట్ 16 (ప్రభాత ఉదయం): బిలియనీర్ మాజీ ప్రధాని థాక్సిన్ షినవత్రా కుమార్తె 37 ఏళ్ల పేటోంగ్టార్న్ షినవత్రా థాయిలాండ్ తదుపరి ప్రధానిగా ఆమోదం పొందారు. తన క్యాబినెట్ కు నేర చరిత్ర కలిగిన న్యాయవాదిని నియమించినందుకు రాజ్యాంగ న్యాయస్థానం మాజీ ప్రధాని స్రేత తావిసిన్ను పదవి నుండి తొలగించిన రెండు రోజుల తరువాత ఆమె ఎంపిక ..మిగతా 2లో

సంపుటి: 2 | సంచిక: 128 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 17 ఆగస్ట్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

రాహుల్‌కు ద్వంద్వ పౌరసత్వం

ఢిల్లీ హైకోర్టులో సుబ్రమణ్యస్వామి కేసు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 16 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పౌరసత్వం విషయంలో భాజపా సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఆయన పౌరసత్వాన్ని రద్దు చేసేలా కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇదే విషయమై తాను గతంలో చేసిన ఫిర్యాదు స్థితిని తెలియజేసేలా హోంశాఖకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. సుబ్రహ్మణ్య స్వామి తరఫున అడ్వొకేట్ సత్యా సబర్వాల్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. వచ్చే వారం ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బ్రిటిష్ పౌరుడని సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. యూకేలో రిజిస్టరైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా గాంధీ పేర్కొన్నట్లు సుబ్రహ్మణ్య స్వామి ..మిగతా 2లో

జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో

అసెంబ్లీ ఎన్నికలు

సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ ఎన్నికలు

అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు.. అక్టోబర్4న ఫలితాలు

మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు

ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

న్యూఢిల్లీ ఆగస్ట్ 16 (ప్రభాత ఉదయం): జమ్ము-కశ్మీర్‌తో పాటు హర్యానా రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. పలు దశల్లో సమీక్షల అనంతరం కశ్మీర్‌లో ఎన్నికలకు ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు కూడా తీసుకున్నామని.. ఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ, అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు ..మిగతా 2లో

బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో

విలీనం చేయడం తథ్యం

విలీనం అయిన వెంటనే కేసీఆర్‌కు గవర్నర్ పదవి

కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి వస్తుంది

రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారు

సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 16 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా.. అది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల ..మిగతా 2లో

రుణమాఫీ పెద్ద మోసం

అడ్డమైన ఆంక్షలు.. అర్థంలేని షరతులు

అన్నదాతలను సీఎం నిండాముంచారు

రుణమాఫీ పేరిట సీఎం మోసానికి తెరలేపారు

రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్ట్ 16 (ప్రభాత ఉదయం): రుణమాఫీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి మోసానికి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని.. మిలియన్ డాలర్ల జోక్‌గా తేలిపోయిందని విమర్శించారు. అందుకే దాని నుంచి అటెన్షన్ డైవర్షన్ చేయడానికే ఈ రకమైన విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఈ రుణమాఫీ.. స్వతంత్ర భారత దేశంలోనే రైతులకు జరిగిన అతిపెద్ద మోసమని కేటీఆర్ మండిపడ్డారు. ఒక దారుణమైన దగా, ఒక మాయ అని అన్నారు. రైతన్నలతో క్రూరమైన పరిహాసం ఆడిందని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు, అర్థం లేని షరతులు, కూతలు-కోతలతో రైతు రుణమాఫీ ఉందన్నారు. అన్నదాతలను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందని అన్నారు. అర్హులైన రైతుల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ కోసం 40వేల కోట్లు అవుతుందని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ముందు చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక సంవత్సరం నేను కడుపుగట్టుకుంటే ఈ డబ్బును అనాయసంగా కట్టేయొచ్చని రేవంత్ చెప్పిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఎన్నికలు అయిపోగానే మళ్లీ ఈ లెక్క మారింది.. 31వేల కోట్లతో రుణమాఫీ చేయాలని కేబినెట్ తీర్మానించిందని తెలంగాణ సీఎంవో జూలైలో ఒక ట్వీట్ చేసిందని తెలిపారు. రుణం తీసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులే అని ఎన్నికల ముందు చెప్పారని.. ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రుణమాఫీ లెక్కలు చూస్తే.. ఉద్యోగికి రుణమాఫీ కట్.. పెన్షనర్‌కు కట్.. ఇన్‌కం ట్యాక్స్ కట్టేటోళ్లకు కట్.. రేషన్ కార్డు లేకుంటే కట్ చేశారని కేటీఆర్ అన్నారు. ఇవన్నీ ఎన్నికల ముందు చెప్పలేదని అన్నారు. సీఎం అంటే నిజానికి చీఫ్ మినిస్టర్.. కానీ ఇప్పుడు కటింగ్ మాస్టర్‌లా పరిస్థితి అయిపోయిందని ఎద్దేవా చేశారు. 60 శాతం మందికి ఎగ్గొట్టి.. కేవలం 40 శాతం మందికి చేసి.. 100 శాతం రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఇంతకుమించిన దగా, మోసం, రైతు ద్రోహం మరొకటి ఉండదని విమర్శించారు. సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకులు, అధికారుల చుట్టూ పడిగాపులు గాచే పరిస్థితి తీసుకొచ్చారని ..మిగతా 2లో

సీఎం రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ

అరగంట పాటు వివిధ అంశాలపై చర్చ

ఫోర్త్ సిటీ ఏర్పాటుపై సుదీర్ఘ చర్చ

పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్‌కాన్ సానుకూలత

న్యూఢిల్లీ, ఆగస్ట్ 16 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కిడికి వెళ్లినా తెలంగాణకు పెట్టుబడులు రప్పించడమే లక్ష్యం గా అడుగులు వేస్తున్నారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అవుతున్నారు కూడా. రెండు రోజుల పర్యటన లో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోనూ సమావేశమ య్యారాయన. తెలంగాణలో నాలుగో సిటీని ఏర్పాటు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబా ద్, సైబరాబాద్ ఉండగా, ముచెర్లలో నాలుగో సిటీకి ప్లాన్ చేస్తున్నారు. అక్కడ ..మిగతా 2లో

దేశ వ్యాప్తంగా వైద్యుల నిరసన

అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు

ఆందోళనల్లో పాల్గొన్న వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు

మమత రాజీనామా చేయాలంటూ బీజేపీ నిరసన

ప్రభుత్వం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం

ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యమంటూ వ్యాఖ్యలు

హత్య కేసులో సీబీఐ దర్యాప్తు ముమ్మరం

కోల్‌కతా, ఆగస్ట్ 16 (ప్రభాత ఉదయం): కోల్‌కతా హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. వైద్యురాలి హత్యాచారం తర్వాత నెమ్మదిగా ఆందోళనలు సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా అల్లరిమూకలు.. ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేందుకు ప్రయత్నించడంతో తాజాగా ఈ ఆందోళనలు మరింత ఉధృతం అయ్యాయి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. తాజాగా కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రి దగ్గర బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. సీజీఓ కాంప్లెక్స్ వెలుపల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారుల్ని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులకు-బీజేపీ శ్రేణుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది.ఇదిలా ఉంటే కోల్‌కతా ఘటనకు నిరసనగా శనివారం.. ..మిగతా 2లో

ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం

విజయవంతం

శ్రీహరికోట, ఆగస్ట్ 16 (ప్రభాత ఉదయం): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది. 17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా.. 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు.ఈ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా ..మిగతా 2లో

కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో

ప్రజాపద్దుల కమిటీ

ప్రకటన జారీ చేసిన స్పీకర్ ఓంబిర్లా

న్యూఢిల్లీ, ఆగస్ట్ 16 (ప్రభాత ఉదయం): పార్లమెంటులో ప్రజాపద్దుల సంఘాన్ని ఏర్పాటు చేస్తూ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ప్రకటన జారీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణు గోపాల్ నేతృత్వంలో ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ కమిటీ ఆడిట్ నిర్వహిస్తుంది. లోక్ సభ, రాజ్యసభ నుంచి 29 మంది సభ్యులు ఇందులో ఉంటారు. నలుగురు తెలుగు ఎంపీలకు సైతం కమిటీలో చోటు దక్కింది. లోక్‌సభ నుంచి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, టీడీపీ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జనసేన ఎంపీ బాలశౌరి, రాజ్యసభ నుంచి బీజేపీ సభ్యుడు డా.లక్ష్మణ్‌లకు చోటు దక్కింది. 2025 ఏప్రిల్ 30 వరకు ఈ కమిటీకి గడువు ఉంటుంది. పబ్లిక్ అకౌంట్స్ ..మిగతా 2లో

రుణమాఫీ పెద్ద మోసం

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. అంకెలు మార్చి.. రంకెలు వేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. మార్పు మార్పు అని రైతులను ఏమార్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదటి మోసం.. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేవుడి మీద ఒట్లు పెట్టి రెండో మోసం.. కేసీఆర్ మీద ద్వేషం.. సకలజనులకు మోసం.. అనేది ప్రభుత్వ పాలసీగా ఉందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మోసం, రెండు లక్షల ఉద్యోగాలు మోసం.. ఆడబిడ్డలకు నెలకు రూ.2500 మోసం, తులం బంగారం మోసం, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు మోసం, 4వేల నిరుద్యోగ భృతి మోసం, జాబ్ క్యాలెండర్ మోసం, దళితులకు 12లక్షలు ఇస్తామన్న మోసం, ఆటో అన్నలకు ఏడాదికి 12 వేలు మోసం, రైతు కూలీలకు నెలకు వెయ్యి మోసం, కౌలు రైతులకు రైతు భరోసా మోసం.. మొత్తంగా చూస్తే రుణమాఫీనే అతిపెద్ద మోసం అని విమర్శించారు.రుణమాఫీకి ఎన్నికల ముందు చెప్పింది 40వేల కోట్లు, కేబినెట్ తీర్మానంలో చెప్పింది 31వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26వేల కోట్లు అని చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఆఖరకు నిన్నటివరకు జరిగిన రుణమాఫీ కేవలం 17,934 కోట్లు మాత్రమే అని తెలిపారు. 22,37,748 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. ఇన్ని కోతలు పెట్టి.. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి.. చిల్లర మాటలు, చిల్లర కూతలు అని విమర్శించారు. ఇందులో కూడా ఎన్ని వస్తాయో, ఎన్ని ఖాతాల్లో పడతాయో, దానికి సంబంధించి ఎన్ని కటింగ్‌లు ఉంటాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటి దఫాలో ఒకటే టర్మ్‌లో 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ చేశామని కేటీఆర్ చెప్పారు. మొదటి టర్మ్‌లో లక్ష రూపాయల వరకే రుణమాఫీ చేస్తే.. 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ అయ్యిందని అన్నారు. ఇప్పుడు రెండు లక్షల రుణమాఫీకి కూడా 17,934 కోట్లు అవుతుందని ప్రశ్నించారు. ఈ ఒక్క లెక్కతో కాంగ్రెస్ రుణమాఫీ ఎంత దగానో, ఎన్ని లక్షల మందిని ముంచారో అర్థమవుతుందని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ చేసి, రైతుబంధు కూడా వేశామని చెప్పారు. మొత్తంగా చూస్తే.. 72వేల కోట్ల రైతుబంధును అకౌంట్లలో డిపాజిట్ చేశామని తెలిపారు. అదే సమయంలో దాదాపు 30వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అంటే రైతులకు రుణమాఫీ, రైతుబంధు రూపంలో లక్ష కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. వానకాలానికి ఇవ్వాల్సిన రైతుభరోసా 11,400 కోట్లు ఎగ్గొట్టావ్ కదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూలైలో రైతుబంధు పడేదని.. ఇవాళ రైతుబంధు పడిందా? అని అడిగారు. రైతుబంధు ఇచ్చే సూచన కూడా కనిపించడం లేదని అన్నారు. మొన్న యాసంగిలో ఎకరానికి 7500 ఇవ్వలేదని.. అప్పుడు 4వేల కోట్లు ఎగ్గొట్టారని కేటీఆర్ విమర్శించారు. రైతుభరోసా కింద ఓవరాల్‌గా ఇవ్వాల్సిన 15వేల కోట్లలో అది ఇవ్వలేదు. రైతు రుణమాఫీ కింద 17వేలు ఇచ్చి ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ దగా, మోసం అని అన్నారు. రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసినవాడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. పాత గోడకు కొత్త సున్నం వేసినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. నీ అడ్డమైన ఫీట్లు చూసి.. ఇన్ని రకాల మోసాలు చేయొచ్చా అని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వాళ్లు కూడా ఆగమవుతున్నారని అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ త్వరలోనే విలీనం అవుతుందని, ఆ వెంటనే కేసీఆర్ గవర్నర్, కేటీఆర్

కేంద్రమంత్రి కాబోతున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని వ్యంగ్యంగా మాట్లాడారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని కేటీఆర్ ఎండగట్టారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించిన కేటీఆర్.. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని%ూ% అలా నేను కూడా స్టోరీలు చెప్పగలనని అన్నారు. ' రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడు. మనోడు అమెరికా అధ్యక్షుడు అయితడని.. మొన్ననే కేజీఎఫ్‌లో ఏదో మీటింగ్ పెట్టి ఆయనెవరో చెప్పారు కదా.. ఈయనే అయితడేమో మరి' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ట్రంప్ సరిపోతలేడని.. రేవంత్‌ను పిలుస్తున్నారేమో అని వెటకారంగా అన్నారు. మాకు రాజీనామాలు కొత్త కాదు.. రేవంత్ రెడ్డికి మోసాలు కొత్త కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మాట తప్పిన సన్నాసి ఎవరని ప్రశ్నించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంపై కూడా కేటీఆర్ స్పందించారు. మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. యథాలాపంగా మాట్లాడుతూ ఒక్క మాట అన్నానని.. అందుకే క్షమించాలని సోదరీమణులను అడిగానని చెప్పారు. తాను ముందుకొచ్చి ఆ మాట మాట్లాడానని తెలిపారు. సబితక్క, సునీతక్క, కోవా లక్ష్మక్క గురించి పనికిమాలిన మాటలు మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పే ఇంగితం గానీ, సంస్కారం గానీ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. సంస్కారం ఉంటే క్షమాపణ చెప్పాలని కోరారు.సంపూర్ రుణమాఫీ జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారంపై ప్రశ్నించారు. వంద శాతం రుణమాఫీ ఎక్కడ జరిగిందని కాంగ్రెస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. రుణమాఫీపై మీరు చెప్పిన మాటల్లో నిజం ఒక్క శాతం నిజం ఉన్నా సరే.. సెక్యూరిటీ లేకుండా నీ కొడంగల్ నియోజకవర్గానికి రావాలని సవాలు విసిరారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని చెబితే అక్కడికక్కడే రాజీనామా చేస్తానని అన్నారు. రాజకీయాలు వదిలేసి.. ఇంట్లోనే కూర్చుంటానని స్పష్టం చేశారు. రుణమాఫీ జరిగిందని నువ్వు చెప్పింది నిజమైతే కొడంగల్‌లో ఏ ఒక్క గ్రామంలో అయినా చర్చ పెడదామని కేటీఆర్ సవాలు విసిరారు. కొడంగల్‌లో మాత్రమే కాదని.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో చాలా ఊర్లు తిరిగి.. ఈ పచ్చి మోసాన్ని ఎండగడతామని స్పష్టం చేశారు. దమ్ముంటే ముఖ్యమంత్రి తన సవాలును స్వీకరించాలని అన్నారు. కొడంగల్‌లో కాకుంటే ఉమ్మడి పాలమూరులోని ఏ నియోజకవర్గంలో అయినా చర్చకు రెడీనా అని తెలిపారు. నీ సొంతూరు కొండరెడ్డిపాలెంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని రుజువు చేయాలని సవాలు విసిరారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా వంద శాతం చేశామని చెప్పుకోవడం సంపూర్ణంగా దిగజారడమే అని కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ కాలేదని చాలామంది రైతులు ఆందోళనలో ఉంటే.. సంబరాలు చేసుకుంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ పచ్చి మోసం, దగా అని పునరుద్ఘాటించారు. రైతులను మోసం చేసినందుకు ముఖ్యమంత్రి మీద చీటింగ్ కేసు పెట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొండల్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన విజయవంతమైనట్లు ఉంది.. అదే రేవంత్ అమెరికా టూర్ ఆ స్థాయిలో వర్కవుట్ అయినట్టు లేదు.. దీంతో ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయిందని అన్నారు. పైగా రేవంత్ రెడ్డి లేని టైమ్‌లో తిరుపతి రెడ్డి ప్రచారం కూడా బాగానే జరిగిందని చెప్పారు. కుటుంబంలో మిగతా సభ్యులు దూసుకెళ్తున్నారనే బాధనా? తాను లేనప్పుడు భట్టి చాలా తిరిగారని భయమో? అధిష్ఠానం ఏదైనా అదిలిస్తుందేమోనని భయమో తెలియదు గానీ.. మొత్తానికి ఆ ఫ్రస్ట్రేషన్‌లో రంకెలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. పంద్రాగస్టుకు స్పీచ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెప్పారని కేటీఆర్ అన్నారు. ఈ విషయం తమకు తెలియక.. పిచ్చోళ్లలెక్క ఇన్ని రోజులు ఉత్తర భారతదేశానికి వెళ్లామని ఎద్దేవా చేశారు. ఇంత గొప్ప ముఖ్యమంత్రిని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు చూస్తుంటే ఆయన మానసిక సంతులనం మీద అనుమానం కలుగుతుందని కేటీఆర్ అన్నారు. పాపం ఆయనకు ఏదో అయినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని వెంటనే వైద్యులకు చూపించాలని ఆయన కుటుంబసభ్యులకు సూచించారు. పిచ్చోడి చేతిలో రాయిలా మారితే రాష్ట్రానికి ప్రమాదమని అన్నారు. రేవంత్‌కు సంబంధించిన అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో ఆయనలో అసహనం, ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయిందని విమర్శించారు. దీంతో తిట్లు, బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. లాగులో తొండలను తోలుతా, చెట్టుకు కట్టేస్తా, చంపేస్తా, నరికేస్తా, ఏట్ల దుంకు, గుడ్లతో గోళీలు ఆడుతా అనే మాటలు మానేయాలని రేవంత్‌కు సూచించారు. నువ్వు కాదు.. సెక్యూరిటీ లేకుండా వెళ్తే రైతులే నిన్ను ఫుట్‌బాల్ ఆడతారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి దివాళాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ జరిగింది హరీశ్‌రావు ఆర్జెంట్‌గా రాజీనామా చెయ్యి అని చిల్లరగాళ్లు పోస్టర్లు పెట్టారని అన్నారు. రుణమాఫీ ఎక్కడ జరిగిందో చెప్పించాలని సవాలు విసిరారు. ఒక విజన్ లేదు, విధానం లేదు, డొల్ల మాటలు, కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని అన్నారు.

సీఎం రేవంత్‌తో
ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

స్పోర్ట్స్ మాత్రమే కాకుండా ఐటీ, హెల్త్ విభాగాలను రప్పించేందుకు ప్రణాళికలు రచించారు. అమెరికా, కొరియా టూర్‌లో కొత్త సిటీ గురించి రేవంత్ టీమ్ చెప్పడం, తాను పర్యటనకు వస్తామన్నారు అక్కడి వ్యాపారవేత్తలు.రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీకి వెళ్లారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ క్రమంలో ఆయనతో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు సమావేశమయ్యారు. ఫోర్త్ సిటీ ఏర్పాటు గురించి ఆయనకు వివరించారు. ఈ విషయంలో మీ విజన్ అద్భుతంగా ఉందన్నారు యంగ్. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తంచేశారు. ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్లు విస్తరణకు అపారమైన అవకాశాలు ఉండడంతో త్వరలో హైదరాబాద్‌ను సందర్శిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం తర్వాత ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఇరువురు మధ్య పెట్టుబడుల అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై రాహుల్ ట్వీట్ చేశారు. యంగ్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందని, సాంకేతిక ఆవిష్కరణలపై తాము చర్చలు జరిపామన్నారు. ఫాక్స్‌కాన్ కంపెనీ ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. 1200 కోట్ల రూపాయలతో రంగారెడ్డి జిల్లా కొంగర కొలాన్‌లో ప్లాంట్ నెలకొల్పింది. ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో నెల లేదా రెండు నెలల్లో ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. దీనిద్వారా తొలి ఏడాదిలో 25వేల మంది ఉపాధి అవకాశాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో
విలీనం చేయడం తథ్యం

మొదటి పేజీ తరువాయి...

సంక్లేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్-యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

రాహుల్‌కు ద్వంద్వ పౌరసత్వం

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఇదే విషయమై 2019లో కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఆయన లేఖ రాశారు. వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని తన లేఖలో ప్రస్తావించారు. అలా కలిగి ఉంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 9, భారతీయ పౌర చట్టం, 1955ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. దీనిపై పలుమార్లు హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాసినా ఫలితం లేదని పేర్కొన్నారు.

ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం
విజయవంతం

మొదటి పేజీ తరువాయి...

డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది. అంతేకాదు, ఇది %ూూ% ప్రాజెక్ట్‌కు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోంది. పీఎస్ఎల్వీ ప్రయోగాలకు ఎక్కు సమయం, ఖర్చు కూడా అధికమే. కానీ, ఎస్ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైనది. తక్కువ ఖర్చు, సమయం, పరిమిత మానవవనరుల సాయంతో కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ఇది ఇస్రో వాణిజ్య ప్రయోగాలను మరింత రెట్టింపు చేయగలదని భావిస్తున్నారు. దీనివల్ల ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో ఇండియా వాటా పెరుగుదలకు తోడ్పడుతుంది. కాగా, 2022లో తొలిసారిగా నిర్వహించిన ఎస్ఎస్ఎల్వీ ప్రయోగం విఫలమైంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యల తెలుసుకొని 2023లో మరో ప్రయోగం నిర్వహించి సక్సెస్ అయింది.

జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో
అసెంబ్లీ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి...

జరుగుతాయి. ఫలితాలు అక్టోబర్4న వెలువడతాయి. మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అటు హర్యానలోని 90 నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 1న సింగిల్‌ఫేజ్‌లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు 4న వెలువడతాయి. అక్టోబర్6 వరకూ రాష్ట్రంలో కొడ్ కొనసాగుతుంది. కాగా జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఇదే తొలి అసెంబ్లీ ఎన్నికలు. ఆగస్టు 9న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తన బృందంతో జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించారు. వీలైనంత త్వరగా ఇక్కడ ఎన్నికలు నిర్వహించేందుకు కమిషన్ కట్టుబడి ఉందని చెప్పారు. 2024 సెప్టెంబర్ 30లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీలైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, అక్కడ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్నికల సంఘం ప్రకారం.. ఉత్తర కాశ్మీర్‌లోని జిల్లాల్లో చాలా సవాళ్లు ఉన్నాయి. ఇక్కడ చాలా ప్రాంతాలు సున్నితమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఉత్తర కాశ్మీర్‌లో అనంత్‌నాగ్, బారాముల్లా, బుద్గాం, బందిపూర్, గందర్‌బల్, కుప్వారా, కుల్గాం, పుల్వామా, షోపియాన్, శ్రీనగర్ జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడగా, దక్షిణ కాశ్మీర్‌లో కథువా, సాంబా, రియాసి, జమ్ము, ఉధంపూర్ వంటి జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడ్డాయి.జమ్మూ కాశ్మీర్‌లో ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించవచ్చని వర్గాల సమాచారం. జమ్మూకశ్మీర్‌లో చివరిసారిగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఏడాది కూడా ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. బీజేపీ, పీడీపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మెహబూబా ముఫ్తీ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2018లో సార్వత్రిక ఎన్నికలకు ముందు భాజపా కూటమిని విచ్ఛిన్నం చేయడంతో మెహబూబా ముఫ్తీ ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత 2019లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి కానీ అసెంబ్లీకి ఎన్నికలు జరగలేదు.జమ్మూ కాశ్మీర్‌లో డీలిమిటేషన్ తర్వాత, అసెంబ్లీలో మొత్తం సీట్లు 114 సీట్లకు పెరిగాయి. వాటిలో 24 సీట్లు పీవోకే పరిధిలోకి వస్తాయి. మిగిలిన 90 సీట్లలో 43 సీట్లు జమ్మూ డివిజన్‌లో, 47 సీట్లు కాశ్మీర్ డివిజన్‌లో ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 87 స్థానాలకు పోలింగ్ జరిగింది. పీడీపీకి అత్యధికంగా 28 సీట్లు వచ్చాయి. దీంతో పాటు బీజేపీకి 25, నేషనల్ కాన్ఫరెన్స్‌కు 15, కాంగ్రెస్‌కు 12 సీట్లు వచ్చాయి. మూడు స్థానాలు ఇండిపెండెంట్లకు, 4 ఇతరులకు దక్కాయి. హర్యానాలోని 90 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించవచ్చు. ప్రస్తుతం ఇక్కడ బీజేపీ ప్రభుత్వం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 40 సీట్లు గెలుచుకుంది. మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం అయ్యారు. ఎంపీ అయిన తర్వాత నాయబ్ సింగ్ సైనీ ఇక్కడ సీఎంగా ఉన్నారు. మరోవైపు మహారాష్ట్రలో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడి 288 స్థానాలకు ఎప్పుడు ఓటింగ్ జరగనుందో తర్వాత తెలుస్తుంది. ఇక్కడ బీజేపీ-శివసేన (షిండే వర్గం) ప్రభుత్వం ఉంది. జార?ండ్‌లో 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ జేఎంఎం-కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.

థాయిలాండ్ ప్రధానిగా
పేటోంగ్టార్న్ షినవత్రా

మొదటి పేజీ తరువాయి...

జరిగింది. పేటోంగ్టార్న్ దేశంలో ఈ పదవిని అలంకరించిన అతి పిన్న వయస్కురాలు అవుతారు. ఆమె షినవత్రా ముగ్గురు పిల్లలలో చిన్నది. అలాగే షినవత్రా కుటుంబంలో ప్రధాన మంత్రి అయిన నాల్గవ సభ్యురాలు. షినవత్రా బావమరిది సోమ్చాయ్ వాంగ్సావత్ 2008లో క్లుప్తంగా ఈ పదవిని నిర్వహించారు. ఆమె సోదరి యింగ్లక్ షినవత్రా 2011 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా పనిచేశారు. సోమ్చాయ్, యింగ్లక్ ఇద్దరూ కోర్టు తీర్పుల ద్వారా పదవి నుండి తొలగించబడ్డారు. అయితే, పేటోంగ్టార్న్ తండ్రి 2006 లో తిరుగుబాటు ద్వారా తొలగించబడ్డాడు.. గత సంవత్సరం బహిష్కరణ తర్వాత థాయిలాండ్ కు తిరిగి వచ్చాడు. థాయిలాండ్ లోని ప్రతిష్టాత్మక పాఠశాలల్లో, యునైటెడ్ కింగ్డమ్లోని ఒక విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె రాజకీయాల్లోకి రాకముందు షినవత్రా కుటుంబం రెండె హోటల్ సంస్థలో పనిచేశారు. ఆమె 2021 లో ఫియు థాయ్ లో చేరారు. ఇంకా ఎన్నికలకు ముందు పార్టీ ముగ్గురు ప్రధాన మంత్రి అభ్యర్థులలో ఒకరిగా ఎంపికైన తరువాత అక్టోబర్ 2023 లో పార్టీ నాయకురాలిగా నియమితులయ్యారు. పేటోంగ్టార్న్ ప్రచారంలో ఉన్నప్పుడు, ఆమె తన కుటుంబ సంబంధాలను అంగీకరించింది. కానీ., ఆమె తన తండ్రి ఏజెంట్ కంటే ఎక్కువ అని వాదించింది.ఇది నా తండ్రి నీడ కాదు. నేను ఎల్లప్పుడూ.. ఎప్పటికీ నా తండ్రి కుమార్తెనే. కానీ., నాకు నా స్వంత నిర్ణయాలు ఉన్నాయి అని ఆమె ఒక విలేఖరికి చెప్పారు. ఫియు థాయ్ అలాగే దాని పూర్వీకులు 2001 నుండి ప్రతి జాతీయ ఎన్నికలలో గెలిచారు. 2023లో సంస్కరణవాద మూవ్ ఫార్వర్డ్ చేతిలో ఓడిపోయారు. ఏదేమైనా మునుపటి సెనేట్, సైన్యం నియమించిన సంస్థ అధికారాన్ని చేపట్టకుండా మూవ్ ఫార్వర్డ్ నిలిపివేసిన తరువాత ప్రభుత్వానికి అవకాశం ఇవ్వబడింది.

కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో
ప్రజాపద్దుల కమిటీ

మొదటి పేజీ తరువాయి...

కమిటీ అనేది పార్లమెంటు.. ప్రభుత్వ ఆదాయ, వ్యయాలను ఆడిట్ చేసే ఉద్దేశంతో ఎంపిక చేసిన సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ. ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఓ సభ్యుడు ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ భారత పార్లమెంటు మూడు ఆర్థిక స్టాండింగ్ కమిటీలలో ఒకటి. పార్లమెంటు సమక్షంలో వివిధ పనులకు మంజూరైన నిధులు సరైన పద్ధతిలో ఖర్చు చేశారా? లేదా? అని మానిటర్ చేయడం పీఏసీ పని. కంఎ÷-ట్రోలర్, ఆడిటర్ జనరల్ (అంఉ) నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత ఈ కమిటీ పరిశీలిస్తుంది. పీఏసీని 1921లో రూపొందించారు. ఇందులో 29 మంది సభ్యులు ఉంటారు. కమిటీ ఛైర్‌పర్సన్‌ని లోక్ సభ స్పీకర్ నియమిస్తారు. ఇందులోని సభ్యుల పదవీ కాలం ఒక ఏడాది. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ రెండో అతిపెద్ద పార్టీగా అవతరించడంతో పీఏసీకి నాయకత్వం వహించే అర్హత పొందింది. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి 2019 జులై నుంచి పీఏసీ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. తాజాగా అదే పార్టీకి చెందిన సీనియర్ నేత కేసీ వేణుగోపాల్‌ని ఛైర్మన్‌గా నియమిస్తూ లోక్‌సభ స్పీకర్ ఆమోదం తెలిపారు.

దేశ వ్యాప్తంగా వైద్యుల నిరసన

మొదటి పేజీ తరువాయి...

ఉదయం 6 గంటల నుంచి దేశవ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల్లో వైద్య సేవలను నిలిపివేయనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రకటించింది. ఎమర్జెన్సీ వైద్య సేవలకు మాత్రం మినహాయింపు ఉంటుందని తెలిపింది. అత్యవసర సేవలందించే క్యాజువాలిటీలు పని చేస్తాయని ప్రకటనలో పేర్కొంది. కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన భారతీయుల్ని తీవ్రంగా కలిచివేస్తోంది. ఆమె హత్యాచారానికి గురైన తీరు గుండెల్ని పిండేస్తోంది. అత్యంత క్రూరంగా ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లుగా పోస్టుమార్టం రిపోర్టు తేటతెల్లం చేస్తోంది. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించినట్లుగా కూడా అర్థమవుతోంది. ఆమె చాలా ఘోరంగా హింసకు గురైనట్లుగా ఘటనాస్థలిని బట్టి స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం విచారణ తాత్సారం చేయడంతో కోల్‌కతా హైకోర్టు జోక్యం పుచ్చుకుని సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఇక దర్యాప్తు బృందం.. సంఘటనాస్థలిని పరిశీలించి వెళ్లిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే అల్లరిమూకలు ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేసే ప్రయత్నం చేశారు. కాగా ఈ కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, ఘటన జరిగిన ఆర్‌జీ కర్ ఆస్పత్రి యాజమాన్యం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కోల్‌కతా పోలీసుల వై

న్యాయం చేయాలని భర్త ఇంటి ముందు భార్య ఆందోళన

అలేఖ్య

భర్త ఉదయ భాస్కర్ ఇంటి ముందు కుటుంబ సభ్యులతో అలేఖ్య

భర్త ఉదయ భాస్కర్, కుమారుడు కౌశిక్‌తో అలేఖ్య

న్యాయం కోసం ఆరు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న భార్య

ఎంతకీ న్యాయం జరగకపోవడంతో భర్త ఇంటి ముందు ఆందోళన దిగిన భార్య

బుద్వేల్, ఆగష్టు 16 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ లో భార్య భర్త పై న్యాయపోరాటనికి దిగింది. శుక్రవారం హైదర్‌గూడలోని భర్త ఇంటి ముందు బైటాయించింది. దివ్యాంగుడైన కుమారుడు కౌశిక్ తో కలిసి ఆందోళన చేపట్టింది. పూర్తి వివరాలలోకి వెలితే... సనత్ నగర్ ఫతేనగర్ కు చెందిన అలేఖ్య కు హైదర్ గూడ కు చెందిన ఉదయ్ భాస్కర్ కు 2014లో వివాహం జరిగింది. 2016 లో బాబు పుట్టాడు. బాబు పుట్టుకతోనే బుద్ధి మాంద్యంతో పుట్టాడు. అప్పటినుంచి భార్యాభర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. 2018 వ సంవత్సరంలో దివ్యాంగుడైన కుమారుడిని కన్నావంటూ భర్త బిట్కూరి ఉదయ్ భాస్కర్ ఆమెను వదిలేశాడు. కుమారుడిని వదిలేసి ఇంటికి రావాలని పట్టుబట్టాడు. బాబును వదిలేసేందుకు అలేఖ్య ఒప్పుకోలేదు. దీంతో బాధితురాలి కుటుంబసభ్యులకు, భర్త కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం అలేఖ్య ఫిర్యాదు మేరకు సనత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఉదయ్ భాస్కర్ పై కేసు నమోదయింది. అప్పటినుంచి భార్యాభర్తల మధ్య కోర్టులో కేసు నడుస్తోంది. సంవత్సరాలు గడిచినా కోర్టులో న్యాయం జరగకపోవడంతో అలేఖ్య భర్త ఇంటిముందు కుటుంబ సభ్యులతో కలిసి బైఠాయించి న్యాయం చేయాలని కోరింది. దీంతో ఉదయ భాస్కర్ కుటుంబ సభ్యులు 15 రోజుల వ్యవధిలో తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో అలేఖ్య తన నిరసనను విరమించుకుంది.

ఉదయ భాస్కర్ - అలేఖ్య పెళ్లి నాటి ఫోటో

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 6వ వర్ధంతి

బుద్వేల్, ఆగస్టు16(ప్రభాత ఉదయం): భారత దేశ మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి 6వ వర్ధంతి కార్యక్రమం అత్తాపూర్ డివిజన్ బీ. జే. పి. అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్ అధ్యక్షతన హైదర్ గూడ చౌరస్తాలో శుక్రవారం జరిగింది. బీజేపీ నాయకులు వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి ఒక గొప్ప భారతీయ రాజకీయ నాయకుడని గుర్తు చేశారు. భారతదేశానికి మూడు పర్యాయాలు ప్రధాన మంత్రిగా పనిచేశారన్నారు. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరన్నారు. హిందూ జాతీయవాద స్వచ్ఛంద సంస్థ అయిన ఆర్ ఎస్ ఎస్ సభ్యుడు కూడా అన్నారు. అతను హిందీ కవి, రచయిత కూడా అని తెలిపారు. అతను పెళ్లి కూడా చేసుకోకుండా భారత మాత సేవ కోసం చివర వరకు తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసిన మహానుభావులు అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మోండ్ర కొమురయ్య, కాడెం సుధాకర్, రాచూరి రాజశేఖర్, కుక్కునూరి కిరణ్ చారి, సులిగే వెంకటేష్, కాకులారం కృష్ణ, నల్లింగ్ రమేష్, బీట్కూరి సిద్దేశ్వర్, మోండ్ర నర్సింహా, పుస్తకాల అశోక్, ఎల్. వెంకటేష్, కొండమీది లింగం, బీజేవైఎం సందీప్, శెట్టిగారి శేఖర్, పొట్ట అనిల్ ముత్యం రెడ్డి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్‌లో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

శంషాబాద్, ఆగస్టు 16(ప్రభాతఉదయం) భారతీయులు పవిత్ర మాసంగా భావించే శ్రావణ మాసము రెండో శుక్రవారం శంషాబాద్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో సామూహిక వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . శ్రీ సరస్వతీ శిశు మందిర్ శంషాబాద్ పాఠశాలలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతం లొ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 100 మంది వరకు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షులు చింతల హనుమంతరావు. ఉపాధ్యక్షులు పంతులు చెన్నయ్య పూర్వ విద్యార్థి సలహా సమితి సభ్యులకు శ్యాం సుందర్ గ్రామ పెద్దలు ప్రధానాచార్యులు సౌభాగ్యవతి ఆచార్యులు పోషకులు పాల్గొనడం జరిగింది.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న ఆడికె రాజు

లక్ష్మి గూడా హౌసింగ్ బోర్డ్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

బుద్వేల్, ఆగస్టు16 (ప్రభాత ఉదయం):లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను కలిసి కాలనీ సమస్యలు వివరించడం జరిగింది . సమస్యలని విన్న ఎమ్మెల్యే స్పందించి వెంటనే కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు అడికె రాజు, నర్సింగ్, ప్రధాన కార్యదర్శి రఘుపతి , రాధాకృష్ణ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ లేని ప్రాంతాలు

రాజేంద్రనగర్, ఆగస్ట్ 16(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం మీనాక్షి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శాతంరాయి గ్రామం, మీనాక్షి పేపర్ మిల్, ధర్మ కాంట, శాతం రాయి పారిశ్రామికవాడ ప్రాంతాలలో శనివారం ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు, శాతం రాయి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బి ఈ లిమిటెడ్, పాశం బండ, సుచిర్ ఇండియా, ఆర్ జి కె, మంజీరా కండక్టర్, విఎన్ఆర్ వెంచర్ ప్రాంతాలలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ప్రాంతాలైన గగన్ పహాడ్, గాగన్పహాడ్ పారిశ్రామిక వాడ, మెట్రో మాల్ గోశాల ఆంధ్ర లిక్కర్ ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు. మైలర్ దేవ్పల్లి సెక్షన్లో... మైలార్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల ప్రాంతాలైన అబ్దుల్లా కాలనీ రాజీవ్ గాంధీ నగర్ ఢిల్లీ హెూటల్ మిలాన్ కాలనీ, మైలార్దేవ్పల్లి గ్రామం ప్రాంతాలలో ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మైలార్దేవ్పల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో పారిశ్రామిక వాడ, గ్రీన్ విచ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో పరిధిలో గల ప్రాంతాలైన క్రిస్టల్ టౌన్ రెహమ్మద్ కాలనీ హాస్యామాబాద్ దస్తగిరి నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

శివరాంపల్లి సెక్షన్ లో...

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు గోల్డెన్ సిటీ డైమండ్ సిటీ బెస్ట్ ప్రైస్ కాన్దారి హిల్స్ శ్రీదేవి కాలనీ భవానీ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు భవాని కాలనీ ప్రేమావతి పేట పిల్లర్ నెంబర్ 285 వరకు, పహాడి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సులేమాన్ నగర్ చింతల్ మెట్ ప్రాంతాలలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు సులేమాన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలైన సులేమాన్ నగర్ కాజా హెూటల్ డైమండ్ సిటీ ప్రాంతాలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు భాషా నగర్ అక్బర్ హిల్స్ చింతల్ మెట్ ఇగ్బాల్ ఫంక్షన్ హాల్ ప్రాంతాలలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు ఎన్ పి ఏ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ప్రభుత్వ పాఠశాల ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ హరినాథ్ చారి తెలిపారు.

హిమాయత్ సాగర్ లో... సన్ సిటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు మ్యాప్ ప్లే టౌన్, విశ్వాస నగర్, స్పెషల్ బ్లాక్, బి బ్లాక్, సన్ సిటీ ప్రధాన గెట్ ప్రాంతాలలో, మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు స్నేహిత విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన బి అండ్ టీ కాలనీ ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్, సన్ సిటీ ప్రాంతాలలో, మధ్యాహ్నం ఒంటి గంటల నుండి రెండు గంటల వరకు ఖాళీ మందిర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఆదర్శనగర్ బైరాగిగూడ భవాని కాలనీ గంధం గూడ హిమగిరి కాలనీ హైదర్ షాకోట్ జె.ఎల్.ఎన్.ఎస్ కాలనీ కపిల్ నగర్ , శ్రీనివాస నగర్ సన్ సిటీ మెయిన్ గేట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

రాజేంద్రనగర్‌లో మైనర్ బాలిక ఆత్మహత్య

బుద్వేల్, ఆగష్టు 16 (ప్రభాత ఉదయం):కడుపునొప్పి భరించలేక ఇంటర్ చదువుతున్న బాలిక బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ లో నివాసం ఉంటున్న మైనర్ బాలిక తండ్రి చనిపోవడంతో తల్లి, అక్కతో కలిసి నివసిస్తోంది. ఈమధ్య బాలికకు తరచూ కడుపునొప్పి తీవ్రంగా వస్తుండటంతో మనస్థాపానికి గురైంది. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పై కప్పు కు ఉన్న రాడ్ కు చున్నీ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్ బాలికకు అబార్షన్ చేసిన డాక్టర్‌కు షాక్

శ్రీ శ్రీనివాస ఆసుపత్రి సీజ్

శంషాబాద్, ఆగస్టు 16(ప్రభాత ఉదయం) రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడి గర్భస్రావం చేయించిన సంఘటనలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ రంజిత్‌కు షాట్ ఇచ్చారు. బాలికకు అబార్షన్ నిర్వహించిన కొత్తూరు లోని క్లినిక్ ను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. శంషాబాద్ మండలంలోని ఎర్రగుంట తండా కు చెందిన 13 సంవత్సరాల మైనర్ బాలికపై జూకల్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి అనే నిందితుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన పాఠకులకు విధితమే. అత్యాచారానికి గురై గర్భం దాల్చిన మైనర్ బాలికను శ్రీ శ్రీనివాస క్లినిక్కు తీసుకువెళ్లి డాక్టర్ రంజిత్ చేత గర్భస్రావం చేయించాడు. ఈ సంఘటనపై విచారణ జరిపిన పోలీసులు కేసు నమోదు చేయగా ఆలస్యంగా స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శుక్రవారం ఆ క్లినిక్ ను సీజ్ చేశారు.

శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో దేవినేని అవినాష్‌కు షాక్

దుబాయ్ వెళ్లడానికి వచ్చిన అవినాష్ కు అనుమతి నిరాకరణ

శంషాబాద్,ఆగస్టు 16(ప్రభాత ఉదయం) ఏపీ వైసిపి నాయకుడు దేవినేని అవినాష్ విదేశాలకు వెళ్లడానికి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకోగా ఎయిర్ పోర్ట్ అధికారులు అతనికి అనుమతి ఇవ్వలేదు. దీనితో తీవ్ర నిరాశకు గురైన అవినాష్ అక్కడి నుండి తిరిగి వెళ్ళిపోయారు. ఈ సంఘటన గురువారం రాత్ర హైదరాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకున్నది. ఏపీ మాజీ మంత్రి దేవినేని నెహ్రూ కుమారుడు దేవినేని అవినాష్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేసిన కేసులో నిందితుడుగా ఉన్నాడు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అవినాష్ మరి కొంతమంది నాయకుల ప్రోత్సాహంతో అప్పటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి జరిగిందని కేసు నమోదు అయింది. ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న అవినాష్ దుబాయ్ వెళ్లడానికి గురువారం సాయంత్రం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అతని పాస్ పోర్టు పరిశీలించిన అధికారులు విమానాశ్రయంలోనికి అనుమతించలేదు. ఎయిర్పోర్టులోనికి వెళ్లే ప్రధాన గేటు దగ్గర తనిఖీ అధికారులు అడ్డుకున్నారు. వెంటనే వారు మంగళగిరి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతనిపై పలు కేసులు ఉన్నాయని అతని ప్రయాణానికి అనుమతించకూడదని వారు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఎయిర్పోర్ట్ అధికారులు అవినాష్ ను అడ్డుకొని తిరిగి పంపించేశారు.

చిలుకూరులో భక్తి శ్రద్ధలతో ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు

మొయినాబాద్ ఆగస్టు 16 (ప్రభాత ఉదయం) మండల పరిధిలోని చిలుకూరులో ధనలక్ష్మి, ధాన్య లక్ష్మి, మా ఇంట రావమ్మ మహాలక్ష్మి అంటూ గౌరమ్మను మహిళలు తమ ఇళ్లల్లో ఏర్పాటు చేసి మహా మంగళహారతితో కోలిచారు. శ్రావణ రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజలు కావడంతో గ్రామాల్లోని మహిళలు వారి వారి ఇళ్లల్లో లక్ష్మిదేవి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు ఏర్పాటు చేసిన లక్ష్మిదేవి వ్రత పూజల్లో పూలు, పండ్లు నైవేద్యంతో పాటు తొమ్మిది రకాల పిండి వంటకాలను నైవేద్యంగా సమర్పించి వేదపండితులచే ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు మంత్రోచరణాలతో ఆదిలక్ష్మి రావమ్మ ధాన్యలక్ష్మి నీవమ్మ ధైర్య లక్ష్మి, గజ లక్ష్మి, విజయలక్ష్మి, సంతాన లక్ష్మి, విద్యలక్ష్మి, ధనలక్ష్మి, అష్టలక్ష్మి మంత్రాలతో లక్ష్మిదేవిని కొలుస్తూ మంత్రోచరణాలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. దీంతో వరలక్ష్మి వ్రత పూజలు వైభవంగా జరుపుకున్నారు వ్రతంలో పాల్గొన్న మహిళలకు ఆనవాయితీగా వసువుబొట్టు తమలపాకులు పండ్లు వక్కలు సమర్పించారు.

సిద్దులగుట్ట రోడ్డు బాగు చేయండి మహాప్రభో

శంషాబాద్, ఆగస్టు 14(ప్రభాత ఉదయం) శంషాబాద్ పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించే వెండికొండ సిద్ధేశ్వర జాతర ఉత్సవాలు దగ్గర పడుతున్న ఆలయానికి వెళ్లే రహదారి మరమ్మతులు చేయడం లేదు. ప్రతి ఏటా శ్రావణమాసం చివరి వారంలో వెండికొండ సిద్ధేశ్వర జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. మూడు రోజులపాటు జరిగే జాతర వేడుకల్లో దాదాపు లక్షమంది భక్తులు పాల్గొంటారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటారు. కానీ శంషాబాద్ రాల్లగూడ నుండి దేవాలయానికి వెళ్లేందుకు ఉన్న రోడ్డు అడుగడుగునా గుంతల మయంగా మారింది. ఈ రోడ్డు పునర్నిర్మానం చేయాలని స్థానిక కౌన్సిలర్ శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్రెడ్డి. మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు ఇప్పటికే వినతి పత్రాలు కూడా అందజేశారు. అయినప్పటికీ అధికారులు ఇప్పటివరకు రోడ్డు మరమ్మతు విషయంలో కానీ పునర్నిర్మాణం విషయంలో కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే ఈ రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఉండడంతో రహదారిపై ప్రయాణించడానికి ప్రజలు ప్రత్యేకంగా భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మునిసిపల్ అధికారులు వెంటనే రోడ్డును పునర్ నిర్మించాలని వెండికొండ సిద్ధేశ్వర ఆలయానికి వెళ్లే భక్తులు కోరుతున్నారు.

శివరాంపల్లి శ్రీ సరస్వతీ శిశు మందిరం లో జరిగిన ద వరలక్ష్మి పూజలలో పాల్గొన్న నాయకులు

శివరాంపల్లిలో వరలక్ష్మి పూజలు

బుద్వేల్, ఆగస్టు16 (ప్రభాత ఉదయం): శివరాంపల్లి శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాంగణంలో శ్రీ వరలక్ష్మి మాత వ్రతము, సామూహికంగా 20 మంది మాతలచే వ్రతము వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమము హైదరాబాద్ డిస్టిక్ ప్రెసిడెంట్, సంచాలన సమితి సభ్యులు పరమానంద బన్సల్, విభాగ్ సహ అంకేక్షక్ చింతాసత్యనారాయణ జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు పెండ్యాల చంద్రమోహన్, సమితి ఉపాధ్యక్షులు, కమిటీ అధ్యక్షులు సదాల చంద్రారెడ్డి కమిటీ కార్యదర్శి గొట్టే అనిల్, సమితి సహకార దర్శి షీలాసంతోష్ , కమిటీ సహ కార్యదర్శి చెరుకుపల్లి సింహం రెడ్డి , కమిటీ సభ్యులు గుమ్మడి మోహన్ రెడ్డి , నలువ వెంకటేష్ గౌడ్ , ప్రధాన చార్యులు శ్రీనివాస్ ఆచార్య బృందం పాల్గొన్నారు.

వరలక్ష్మీ పూజలలో పాల్గొన్న మాతృ మూర్తులు

రైతులకు ప్రభుత్వం సాగునీటి ఇబ్బందులు రానివ్వదు

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కాలువలో జమ్మూ వండుమట్టిని తొలగించాలి

వీపనగండ్ల,ఆగస్టు16(ప్రభాత ఉదయం)సాగునీటి కాలువలలో అడ్డుగా ఉన్న జమ్మును పేరుకుపోయిన ఒండ్రు మట్టిని తొలగించేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం పానుగల్ మండల పరిధిలోని రేమొద్దుల, కిష్టాపూర్, గోప్లాపూర్ గ్రామాల శివారులలో ఉన్న కేఎల్ఐ డి8 కాలువను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రైతులకు సాగునీటి కష్టాలను రానివ్వవద్దని, కాలువలలో పేరుకుపోయిన ఒండ్రు మట్టి, జమ్మును తొలగించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాలువలలో సాగునీరు ముందుకు పారేలా రైతులు సహకరించాలని ఆయన కోరారు.రైతులకు సాగునీరు అందించే విషయంలో శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలను సిద్ధంచెయ్యాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు,మాజీ జడ్పీటీసీ రవి కుమార్,,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ సాగర్,రాము యాదవ్,పుల్లా రావు,బ్రహ్మం, ఇరిగేషన్ అధికారులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కే ఎల్ ఐ కాలువను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

రైతులతో మాట్లాడుతున్న మంత్రి కృష్ణారావు

జోగులాంబని దర్శించుకున్న సీఎం సోదరుడు జగదీశ్వర్ రెడ్డి

అలంపూర్, ఆగస్టు16(ప్రభాత ఉదయం) అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవది తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠం అలంపురం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహోదరుడు ఎనుముల జగదీశ్వర్ రెడ్డి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో పురంధర్ కుమార్ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు చేయించారు. అనంతరం అమ్మవారి శేష వస్త్రాలు జ్ఞాపికను బహుకరించారు.

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

డాక్టర్‌లపై దాడులు అరికట్టాలి

కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన నిర్వహించిన వైద్యులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు16(ప్రభాత ఉదయం) ప్రజలకు వైద్యం ద్వారా సేవలు అందిస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడుతున్న వైద్యుల పై దాడులు చేసి చంపడం పై ప్రభుత్వాలు స్పందించాలని గద్వాల జిల్లా మెడికల్ అసోసియెషన్ సభ్యులు డాక్టర్ మోహన్ రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలకత్తా లోని డ్యూటీ లో వున్నా మెడికల్ డాక్టర్ పై కొంత మంది మూకారులు దాడి చేసి చంపడం పై ఇండియన్ మెడికల్ అస్సోసియేషన్ పిలుపు మేరకు జిల్లా కేంద్రం లో అంబేద్కర్ సర్కిల్ నుండి కృష్ణ వేణి చౌరస్తా వరకు క్వోత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ రాత్రి, పగలు అని తేడా లేకుండా నిరంతరంగా శ్రమిస్తున్న డాక్టర్ లపై దాడులు చేస్తూ భౌతికంగా హింసిస్తున్నా ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, కలకత్తా లొ జరిగిన సంఘటన పై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా భేనర్జీ, దేశ ప్రధాని మోడీ స్పందించాలని డాక్టర్ లు డిమాండ్ చేశారు. కలకత్తా లో జరిగిన సంఘటనకు భాద్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని ప్రభుత్వాలను కోరారు. ఇండియన్ మెడికల్ అస్సోసియేషన్ దేశ వ్యాప్త పిలుపు మేరకు నేటి నుండి 24 గంటల వరకు వైద్య సేవలు నిలిపివేస్తున్నామని, అత్యవసర సేవలు తప్ప అన్నిరకాల వైద్య సేవలు నిలిపివేసి నిరసన చేపట్టడం జరుగుతుందని డాక్టర్స్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ లు గోవర్ధన్, నళిని, కిషోర్, అశోక్, శ్యామ్, శ్రీధర్ గౌడ్, వృషాలి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీకి చెక్కు అందజేస్తున్న సతీష్

మొక్కు తీర్చుకున్న వనపర్తి కాంగ్రెస్ సీనియర్ నేత సతీష్

కొత్తకోట, ఆగస్టు16(ప్రభాత ఉదయం) వనపర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ పోటి చేసిన ప్రస్తుత శాసనసభ్యులు తూడిమేఘరెడ్డి గెలవాలని గతంలో కాంగ్రెస్ సీనియర్ నేత సమన్వయ కర్త శ్రీలక్కాకులసతీష్ వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో శ్రీకోటిలింగేశ్వరస్వామివారిని మ్రొక్కుకొని శాసనసభ్యుడిగా గెలిచిన వెంటనే ఐదు లక్షల రూపాయలు విరాళం ప్రకటించి ఇప్పుడు ఐదు లక్షల రూపాయలను ఈరోజు శ్రీకోటిలింగేశ్వరస్వామివారి సమక్షంలో అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రుమాళ్ళమహేశ్వర్ ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్ ఆలయ నిర్వాహకులు రుమాళ్ళజగధీశ్వర్ , ఆలయ అర్చకులు జగదీష్ స్వామి ,అనిల్ స్వామి, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకులసతీష్, టౌన్ అధ్యక్షుడు చీర్ల చందర్ కౌన్సిలర్ లు వెంకటేష్ , మధుగౌడ్ , ఎస్ ఎల్ ఎన్ అధినేత రమేష్, మన్యంకొడ , రామకృష్ణ లు పాల్గొన్నారు.

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఎమ్మెల్యే జిఎంఆర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

కౌకుంట్ల మండల కేంద్రానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్యే జిఎంఆర్

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, ఆగస్టు16(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండలం కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సెక్రటేరియట్ లో శుక్రవారం కౌకుంట్ల మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కలిశా రు, ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కౌకుంట్ల మండలం అభివృద్ధిలోకాగితాలకే పరిమితమైందే తప్ప మండల కేంద్రంలో, ఎంపీడీవో ఆఫీస్, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పలేదని, పైగా మండలం సంబంధించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం గెజిట్ పై నోటిఫై చేయకపోవడంతో ఎమ్మార్వో తదితర ప్రభుత్వ అధికారులకు గత సంవత్సర కాలంగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో... మండలం సంబంధించి గెజిట్ పై నోటిఫై చేసి, ఎంపీడీవో ఆఫీస్, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలను కౌకుంట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలసి వినతి పత్రం ఎమ్మెల్యే జియంఆర్, అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి , పలువురు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో కనివిని, ఎరగని స్థాయిలో రైతు రుణమాఫీ

ఎమ్మెల్యేలు జిఎంఆర్, ఐలయ్య లు

హైదరాబాద్, ఆగస్టు16(ప్రభాత ఉదయం)రైతు రుణమాఫీ, తదితర అంశాలపై ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ... బిల్లా, రంగ, బావ-బామ్మర్దులు హరీష్, కేటీఆర్ లు అక్కస్సు వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు.జులై 22 నాడు రైతులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దుర్భరంగా ఉన్న, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన, ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. దేశ చరిత్రలో కనివిని, ఎరగని స్థాయిలో రైతు రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పినట్టుగా ఆగస్టు 15 నాటికి రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేశామన్నారు. జూలై 18 నాడు లక్ష రూపాయల రుణాలను, జులై 30 నాడు లక్షన్నరా లోపు రుణాలను ఆగస్టు 15 నాడు రెండు లక్షల వరకు రుణాలను ఏకకాలంలో రైతులకు రుణాలు మాఫీ చేసి తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రుణ విముక్తులను చేసింది. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు బురద జల్లడం మానుకోవాలి.ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి, అధికారం పోయిన ఇంకా బిఆర్ఎస్ నాయకులు అహంకారపూరిత వాక్యాలు చేయడం సరికాదన్నారు.ఆగస్టు 15 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మాజీ మంత్రి హరీష్ రాజీనామా చేయకుండా, ఇంకా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న హరీష్ రావు ఏమాత్రం సిగ్గు, లజ్జ ఉన్నా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష గురించి మాట్లాడే హక్కు హరీష్, కేటీఆర్ లకు లేదు, మీ మామ మాజీ ముఖ్యమంత్రి భాష తెలంగాణ ప్రజలందరికీ తెలుసు, ప్రజాస్వామ్యంలో విలువల్లేని రాజకీయం చేసిన చరిత్ర కెసిఆర్ కుటుంబాన్నిదన్నారు. ఎమ్మెల్యేలను, మంత్రులను బానిసలుగా చూసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది, మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని, అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం. చిన్న స్థాయి నుండి కష్టపడి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాజకీయాల్లో ఎదిగారు, కేటీఆర్ లాగా తండ్రిని అడ్డం పెట్టుకుని రాజకీయాల్లోకి రాలేదు.జ్యుడీషియరీ వ్యవస్థ పట్ల కేటీఆర్ కు గౌరవం లేదు, ఒకపక్క కేసు కోర్టులో నడుస్తుండగా, బై ఎలక్షన్లు వస్తాయని కేటీఆర్ చెప్పడం జ్యూడిషర్ వ్యవస్థను అవమానించడమే.బిఆర్ఎస్, బిజెపి విలీనంపై ప్రజలు చర్చించుకుంటున్నారు, ప్రజా పాలన నచ్చి, స్వచ్ఛందంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారు, త్వరలో మరి కొంత మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరబోతున్నారు.ఆర్టీసీ ఉచిత బస్ ప్రయాణం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తుంటే అక్కసు, అహంకారంతో మహిళలను కించపరిచిన కేటీఆర్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి. లేకుంటే మహిళలే కేటీఆర్ కు బుద్ధి చెపుతారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు, అడ్డగోలు ఆరోపణలు చేస్తే బిడ్డ ఖబర్దార్ తాట తీస్తామంటూ తీవ్రస్థాయిలో కేటీఆర్, హరీష్ లను హెచ్చరించారు.

కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహిళలకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

కొత్తకోట, ఆగస్టు16(ప్రభాత ఉదయం) తెలంగాణ మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కొత్తకోట పట్టణంలో శుక్రవారం పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు . ఈ నిరసన కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి కేటీఆర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల అనుచితంగా మాట్లాడి కించపరుస్తూ బస్సులలో బ్రేక్ డాన్సులు,లి రికార్డింగ్ డ్యాన్సులు చెయ్యండి అంటూ అత్యంత అవహేళనంగా మాట్లాడడం పట్ల త్రీవంగా ఖండిస్తూ తెలంగాణలో ఉండే మహిళలకు తెలంగాణలో ఉండే మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల ఇదేనా నీ సంస్కారం, మీ తల్లిదండ్రులు మీకు మహిళల పట్ల నేర్పిన గౌరం ఇదేనా కేటీఆర్ ఇలాగే మరోసారి మహిళలను కించపరిచేలా మాట్లాడితే అక్కచెల్లెళ్లతో కేటీఆర్ కు చీపురు దెబ్బలు తప్పవని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ కార్యదర్శి పి రవీందర్ రెడ్డి, సలీం ఖాన్, జెసిబి రాములు,రాష్ట్ర ఫిషరీస్ కార్యదర్శి సంద వెంకటేష్, జె కె. రాజు, కదిరే సాయిలు, ఎండి గఫార్, ముంత సాయిలు యాదవ్, వనపర్తి కృష్ణారెడ్డి, రాములు యాదవ్, వలుగోమని శ్యాం, మద్యం మోని అంజన్న యాదవ్,బాలరాజ్, ఎండి ఇజాజ్జి, శ్రీకాంత్, మహేశ్వర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, అబ్బు, బాలరాజు, ఖలీల్,మహేష్, రాములు, నగరాములు కొత్తకోట సోషల్ మీడియా కార్తీక్ గౌడ్, దేవరకద్ర జిఎంఆర్ సోషల్ మీడియా నవీన్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, ఆగస్టు16(ప్రభాత ఉదయం)ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం రెండవ జత ఏకరూప దుస్తులు విద్యార్థులకు రేపు సాయంత్రంలోగా ఇచ్చేయాలి . అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించాలి – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థుల నమోదు శాతం తో పాటు పదవ తరగతి విద్యార్థుల పాస్ శాతం గణనీయంగా పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి. సమావేశ హాల్లో మండల విద్యా అధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి. సమావేశ హాల్లో మండల విద్యా అధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందని రేపటి నుండి ఉదయం 9.00 గంటల వరకు పాఠశాలల్లో హాజరు కావాలని ఆదేశించారు. ప్రతి ఉపాధ్యాయుడు తన సెల్ ఫోన్లో జి.పి ఎస్. కెమెరా యాప్ డౌన్లోడ్ చేసుకొని పాఠశాల చేరుకున్న వెంటనే సెల్ఫీ ఫోటో తీసుకొని సంబంధిత క్లస్టర్ హెడ్మాస్టర్ కు పంపించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా మండల విద్యా అధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్ల హాజరు ను జిల్లా విద్యా అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందని రేపటి నుండి ఉదయం 9.00 గంటల వరకు పాఠశాలల్లో హాజరు కావాలని ఆదేశించారు. ప్రతి ఉపాధ్యాయుడు తన సెల్ ఫోన్లో జి.పి ఎస్. కెమెరా యాప్ డౌన్లోడ్ చేసుకొని పాఠశాల చేరుకున్న వెంటనే సెల్ఫీ ఫోటో తీసుకొని సంబంధిత క్లస్టర్ హెడ్మాస్టర్ కు పంపించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా మండల విద్యా అధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్ల హాజరు ను జిల్లా విద్యా అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆలస్యం అయ్యే విధుల పట్ల నిర్లక్ష్యం చేసే ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.కొన్ని పాఠశాలల్లో ఇంకా రెండవ జత ఏక రూప దుస్తులు ఇవ్వలేదనే ఫిర్యాదులు వస్తున్నాయని, ఇప్పటికే పాఠశాలకు వచ్చిన దుస్తులను రేపు సాయంత్రం లోగా విద్యార్థులకు ఇచ్చేయాలని ఆదేశించారు. రాని పాఠశాలలు వచ్చినవి వచ్చినట్లు ఇచ్చేయాలి తప్ప వద్ద పెట్టుకోవద్దని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో బోధించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అది పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఖచ్చితంగా ఆంగ్ల మాధ్యమంలో బోధించాలని సూచించారు. దాదాపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పించడం జరిగింది. కాబట్టి ఇక విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ఆదేశించారు. అదేవిధంగా వచ్చిన విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చూసుకోవాలి. ఈసారి పదవ తరగతి పాస్ శాతం గణనీయంగా పెరగాలని అందుకు కృషి చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం పదవ తరగతిలో అత్యల్ప పాస్ శాతం, క్రమంగా విద్యార్థుల నమోదు తగ్గుదల అవుతున్న పాఠశాలల గురించి హెడ్మాస్టర్ లను వివరణ ఇచ్చిన సూచనలు రేపటి నుండి అమలు జరగాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా విద్యా అధికారి గోవింద రాజులు, యం.ఈ.ఓ లు, క్లస్టర్ హెడ్మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.